తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
ఆదివారం
7 డిసెంబర్ 2025
Follow :

# అంబేద్కర్ కొందరివారు కాదు అందరివారు

### చేవెళ్ల అధ్యక్షులు సున్నపు ప్రవీణ్



**చేవెళ్ల, డిసెంబరు 06 (జనంసాక్షి)** అంబేద్కర్ కొందరివారు కాదు అందరివారు అని చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అంబేద్కర్ దేశ భవిష్యత్తు పునాదుల కోసం ఎంతో శ్రమించారని, భారతదేశానికి ఒక దిక్సూచిని అందించిన మహానుభావుడు అని కొనియాడారు. ఆయన కల్పించిన హక్కుల ద్వారానే దేశంలో అందరికీ సమన్యాయం పొందేందుకు వీలు పడిందని గుర్తుచేశారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ అడుగుజాడల్లో నేటితరం యువత నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమతాసైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్, ఆలిండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు బ్యాగరి ప్రభాకర్, సమతాసైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు రామస్వామి, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మాచనపల్లి రాంచందర్, ఆలిండియా మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కావలి గణేష్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు బ్యాగరి భాస్కర్, రవీందర్, తలారి శ్రీనివాస్, బురాన్ నరేష్, బ్యాగరి అజయ్, సున్నపు నర్సింలు, బ్యాగరి ప్రవీణ్, యాదగిరి, నవీన్, మల్లేష్, డానియల్, సీపీఎం డివిజన్ అధ్యక్షులు అల్లి దేవేందర్, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్, బ్యాగరి అరుణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు ఉన్నారు.

## భారత రాజ్యాంగం పట్ల పౌరులు
# అవగాహన పెంపొందించుకోవాలి

- సీపీఐ ఆధ్వర్యంలో బీఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**కాప్రా డిసెంబర్ 6 (జనం సాక్షి):** భారత రాజ్యాంగం పట్ల దేశ పౌరులు అవగాహన పెంపొందించుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్. బోస్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా విఎస్. బోస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంను అమలు చేయడంలో పాలక వర్గాలు విఫలం చెందారని వారు ధ్వజమెత్తారు. రాజ్యాంగంలో పొందు పరిచిన ఆదేశిక సూత్రాలను మార్చుడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నదని, అది బీజేపీ దాని అనుబంధ సంస్థలు ఆర్ఎస్ఎస్ తరం కాదని అన్నారు. 140కోట్ల దేశ ప్రజలు ఆరాధించే గ్రంథం ఏదైనా ఉంది అంటే అది భారత రాజ్యాంగం అని, అటువంటి గ్రంథాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తే కాలగర్భంలో బీజేపీ కలిసిపోతుందని వారు ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగం కల్పించిన అన్ని హక్కులను ప్రజలకు సమానంగా పంచాలని వారు పాలకులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్, ఉప్పల్ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు లక్ష్మీ నారాయణ, మిరియాల సాయిలు, ఏఐవైఎఫ్ నాయకులు రాజ్ కుమార్, అక్షర్, భరత్, ప్రతాప్, విజయ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల అమరుడు
# సాయి ఈశ్వరచారికి ఘన నివాళి

- రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం ఆగదు
- అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం : వగ్గు చంద్రశేఖర్ రావు



**మల్కాజిగిరి డిసెంబర్6(జనంసాక్షి) :** బీసీ రిజర్వేషన్ల పూర్తి అమలు కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన అమరుడు సాయి ఈశ్వర చారి స్ఫూర్తిని కొనసాగించాలని బహుజన నాయకులు పిలుపునిచ్చారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆనంద్ బాగ్ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ధన నివాళులర్పించారు. అనంతరం సాయి ఈశ్వర చారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బహుజన కులాల చైతన్య వేదిక వ్యవస్థాపకులు వగ్గు చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలు, బీసీ రిజర్వేషన్ల అమలే సాయి ఈశ్వర చారికి మనం అర్పించే నిజమైన నివాళి అన్నారు. బీసీల హక్కుల సాధన కోసం ప్రాణాలర్పించిన ఈశ్వర చారి ఆత్మబలిదానం వృథా కాకూడదని, రిజర్వేషన్లు పూర్తి స్థాయిలో అమలు అయ్యే వరకు తమ పోరాటం మరింత ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. బీసీ రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పూలపల్లి సుందర్ యాదవ్, కరణం గోపి, జీడి నవీన్ గౌడ్, ఉడుత నవీన్, అప్పాల శ్రీనివాస్, కాసర్ల నాగరాజు, జోగు శ్రీనివాస్, పిట్టల భాస్కర్, గుంటి భీమ్ రాజ్, శ్రీకాంత్ యాదవ్, చుక్క సుధాకర్ పటేల్, లక్ష్మణ్, ఈశ్వర్, బాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సామాజిక వర్గాలకు రాజ్యాధికారం
# అంబేద్కర్ పుణ్యమే

- అంబేద్కర్ సంఘాల తాలూకా అధ్యక్షుడు రమేష్ బాబు
- ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు



**కొడంగల్ ,డిసెంబర్ 06 (జనం సాక్షి):** ప్రజాస్వామ్యంలో రాజ్యాంగబద్ధంగా సామాజిక వర్గాలకు రాజ్యాధికారం దక్కడం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పుణ్యమే అని అంబేద్కర్ సంఘాల తాలూకా అధ్యక్షుడు యు. రమేష్ బాబు అన్నారు.శనివారం తాలూకా కేంద్రం ప్రధాన కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద 69వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని రమాబాయి సంఘం నాయకురాలు అంబేద్కర్ సంఘాల నాయకులు స్థానిక దళిత సంఘం ప్రతినిధులు ఎస్సీ కాలనీ నుంచి ర్యాలీగా ప్రధాన కూడలికి చేరుకున్నారు.అంబేద్కర్ కు పూలతో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో యు.రామేష్ బాబు ,రమాబాయి కమిటీ అధ్యక్షురాలు పి.మల్లమ్మ తదితరులు మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాలకు ముఖ్యంగా అన్ని సామాజిక మహిళలకు హక్కులు కల్పించిన మహోన్నతుడని అన్ని వర్గాలకు అన్ని కులాలకు రాజ్యాధికారమే సమన్యాయాన్ని కల్పిస్తుందని అన్నారు. అన్ని రాజకీయ రంగాల్లో 50 శాతం మహిళలకు సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగబద్ధంగా అంబేద్కర్ చేసిన కృషి అని అన్నారు. ప్రస్తుతం స్థానిక ఎన్నికల్లోను రాజ్యాంగబద్ధంగా అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు అమలు కావడం ఆయనకు అందరు రుణపడి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ రమాబాయి కమిటీ అధ్యక్షురాలు పి.మల్లమ్మ డి. శాంతమ్మ జీ.భారతి,యు.శోభ, డి.శిరీష, యు.అంజమ్మ, డి. లక్ష్మి,యు. అమృతమ్మ,జి. నిర్మల ,పి .కృష్ణవేణి. యు. బాలమ్మ.కే.పద్మ,నరసమ్మ, జుట్టు అంజమ్మ, కొడంగల్ తాలూకా అంబేద్కర్ ప్రజాసంఘాల అధ్యక్షులు యు .రమేష్ బాబు, సాక్షి అంజన్న, జి .జగన్ మోహన్ ,పి .వెంకటయ్య, కె .వెంకటయ్య, జి. అశోక్ పాల్గొన్నారు.

## భీమ్ రావ్ అంబేద్కర్‌కి ఘన నివాళులర్పించిన ఆందోజు రవీంద్ర చారీ



**హయత్ నగర్, డిసెంబర్ 06 (జనం సాక్షి):** సమ సమాజ నిర్మాణానికి పునాది, భారత రాజ్యాంగ అమలు చేయటమే ఏకైక మార్గం గా, భారత జాతి ప్రజలు అర్థం చేసుకోవాలని సిపిఐ రాష్ట్ర నాయకులు ఆందోజు రవీంద్ర చారీ, ముత్యాల యాదిరెడ్డి లు అన్నారు. డా బిఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా అబ్దుల్లాపూర్ మెట్టు మండల పార్టీ కార్యదర్శి అజ్మీర్ హరిసింగ్ నాయక్ ఆధ్వర్యం లో రావి నారాయణ రెడ్డి ఫేస్ -3 భూ పోరాట కేంద్రంలో అంబేద్కర్ విగ్రహనీకి, పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన సేవలు, త్యాగాలను కొనియాడారు, అంబేద్కర్ అందరి మనిషి, నిజమైన భారతీయుడి గా వారు అభివర్ణించారు. కుల నిర్మూలన కై ఉద్యమం చేసిన ఉద్యమ నిర్మాణకుడు గా, మహాద్ చెరువు పోరాటం ద్వారా మంచి నీళ్లు ఇచ్చిన మహా త్యాగీ అయ్యాడని వారు గుర్తు చేశారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం కోసం పరితపించే మానవతావాది అని వారు కొనియాడారు. అణగారిన వర్గాల ప్రజలకు సకల సౌకర్యాలు, రాజ్యాధికారం మే ఆయనకు నిజమైన నివాళులు అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, పబ్బతి లక్ష్మణ్, అరుణ, శేషరాజు పల్లి శ్రీదేవి, శేఖర్, యాదగిరి, మధు, శోభన్ నిరంజన్, మంగళపల్లి రవి, లాలప్ప, వీరేష్, సుజాత, అరుణ, సరిత, నీలా, తదితరులు పాల్గొన్నారు.



ఒక్క అవకాశం ఇవ్వండి....

## గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం

### దేవనూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి రేణుఖా దేవి కిషన్ రావు

తాండూరు డిసెంబర్ 6(జనంసాక్షి)ఒక్క అవకాశం ఇవ్వండి.... గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని దేవనూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి రేణుఖా దేవి కిషన్ రావు కోరారు. శనివారం యాలాల మండలం దేవనూర్ గ్రామంలో ఎన్నికల సందర్భంగా గ్రామంలో జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ అభ్యర్థి రేణుఖా దేవి బ్యాట్ గుర్తుకు అమూల్యమైన ఓట వేసి విజయ అవకాశాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నాయకులు ఉన్నారు.

## మృతురాలు కుటుంబ సభ్యులకు మనోధైర్యం

### మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**తాండూరు డిసెంబర్ 6(జనంసాక్షి):** మృతురాలు కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మనోధైర్యం కల్పించారు.తాండూరు పట్టణానికి చెందిన మౌలానా షకీల్ తల్లి శు క్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి శనివారం మృతురాలి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే విధంగా మనోధైర్యం కల్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని అల్లాను ప్రార్థించారు. పైలెట్ వెంట బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు తదితరులు ఉన్నారు.

## గ్రామ ప్రజలకు ఉప సర్పంచ్‌గా ఎన్నో సేవలు చేశాను సర్పంచిగా ఎన్నుకుంటే ప్రజలకు మరింత సేవలు అందిస్తాలి

### బూరుగుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి వరప్రసాద్ రెడ్డి



**మోమిన్ పేట డిసెంబర్ 06 (జనం సాక్షి) :** బూరుగుపల్లి గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మరింత సేవలు అందిస్తానని బూరుగుపల్లి అభ్యర్థిగా గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు పోటీలో ఉన్నానని అన్నారు శనివారం బురుగుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి వరప్రసాద్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను వేడుకున్నారు, గ్రామంలో వీధి దీపాలను ఏర్పాటు చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ మంచినీళ్లు అందుబాటులో ఉండే విధంగా చూస్తానని, గ్రామం పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపడతానని అన్నారు. గ్రామంలో ఉన్న పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలకు రాజకీయాలకతీతంగా సేవలందించి ప్రజల మన్ననలను పొందుతానని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలతో పాటు ఇందిరమ్మ ఇల్లు, అర్హులకు నూతన రేషన్ కార్డులు, పెన్షన్లు సక్రమంగా అందించే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. గ్రామస్తులందరూ సర్పంచ్, వార్డు సభ్యులను అందర్నీ గెలిపించాలని వరప్రసాద్ రెడ్డి సూచించారు

## సాఫ్ట్ వేర్ ఉద్యోగం వదిలి సర్పంచ్‌గా పోటీలో నిలిచిన యువకుడు దేవిదాస్ రాథోడ్



బొంరాస్ పేట,దుద్యాల డిసెంబర్ 6 (జనం సాక్షి):దుద్యాల మండల పరిధిలోని సత్తర్ కుంటతండా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దేవిదాస్ రాథోడ్ సాఫ్ట్ వేర్ ఉద్యోగం వదిలి ప్రజాసేవ చేసేందుకు సర్పంచ్ గా పోటీలో నిలబడ్డాడు.సీఎం రేవంత్ రెడ్డి,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి, మండలాధ్యక్షుడు ఆవుటి శేఖర్ సహాయంతో గ్రామానికి నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు.ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు సందేశం ఇచ్చారు.ఇప్పటికే గ్రామపంచాయతీ గ్రామానికి రూ.30 లక్షలు మంజూరయ్యే పనులు జరుగుతున్నాయని, పీర్లగడ్డతండా, సత్తర్ కుంటతండా, బొల్లిబాయితండా, గడ్డమీదితండాలను ఇప్పటికే సిసి రోడ్లు వేయడం జరిగిందని,అంగన్వాడి భవనాలు,బీటి రోడ్లు మంజూరయ్యాయన్నారు.లైబ్రరీ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.

## బీసీ రిజర్వేషన్ల కోసం ప్రాణత్యాగం చేసిన సాయి ఈశ్వర్‌చారి

- యువత, విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడకండి.
- ప్రభుత్వాలతో, ఆధిపత్య కులాలతో కలిసి సంఘటితంగా పోరాడుదాం.
- సంతాప సభలో పలువురు బీసీ నాయకులు



తాండూరు డిసెంబర్ 6(జనంసాక్షి)బీసీ 42శాతం రిజర్వేషన్ల కోసం ప్రాణత్యాగం చేసిన బీసీ ఉద్యమ తొలి అమరుడు సాయి ఈశ్వర్ చారికి తాండూర్ బీసీ సంఘం ఆధ్వర్యంలో విశాల్ మార్ట్ వద్ద సాయంత్రం 6:30 గంటలకు నిర్వహించిన కాండిల్ శ్రద్ధాంజలి సభ ఘనంగా ముగిసింది.సభలో బీసీ సంఘం నాయకులు, యువత, విద్యార్థులు, మహిళలు, పెద్దఎత్తున బీసీ బంధువులు పాల్గొని అమరుడైన సాయి ఈశ్వర్ చారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. పాల్గొన్న ప్రతి ఒక్కరూ సాయి ఈశ్వర్ చారి కుటుంబానికి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని, బీసీ 42శాతం రిజర్వేషన్లను తక్షణమే చట్టబద్ధం చేయాలని డిమాండ్ చేశారు.యువత ఎవ్వరూ ఇలాంటి ఆత్మహత్యాత్మక చర్యలకు పాల్పడకూడదని,బీసీ హక్కుల కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో, సంఘటితంగా పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు.

## పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు

### అదనపు తరగతి గదులు మంజూరు కోసం అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం



**జిల్లేడు చౌదరి గూడ (జనంసాక్షి) :** ఉపాధ్యాయులు పాటలు చెప్పమ్మా, వెళ్ళామా, సమయానికి జీతాలు వచ్చాయా అనట్లే ఉంటారు కానీ కొందరు ఉపాధ్యాయులు పాఠశాల అభిరుద్ది వైపు అడుగులేస్తారు ఇలాగే జిల్లేడు చౌదరిగూడ ప్రాథమికపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాఠశాల అభిరుద్ది చేయాలనీ సంకల్పంగా ఉన్నారు. ఇందుకుగాను శనివారం నాడు అడిషనల్ కలెక్టర్ కు పాఠశాల తరగతి గదులు చూయించి ఐదవ తరగతి వరకు విద్యార్థులుఉన్నారు వారికీ నాలుగు తరగతి గదులు మాత్రమే ఉన్నాయి అదన్నపు తరగతి గదులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## చేవెళ్ల మండల పరిధిలో ఇద్దరు సర్పంచ్‌లు ఏకగ్రీవం



**చేవెళ్ల, డిసెంబరు 06 (జనంసాక్షి)** చేవెళ్ల మండల పరిధిలోని 25 సర్పంచ్‌ల స్థానాల్లో రెండు స్థానాల్లో ఇద్దరు సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల పరిధి చన్‌వెల్లిలో గుండన్నగారి ప్రభాకర్ రెడ్డి, మీర్జాగూడలో సుష్మా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య చన్‌వెల్లిలో సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన గుండన్నగారి ప్రభాకర్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. గ్రామాభివృద్ధిలో రాజీలేకుండా ముందుకు సాగాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సొసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, నాయకులు సున్నపు వసంతం, గుండాల రాములు, మర్పల్లి క్రిష్ణా రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, జంగా రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, గ్రామ పెద్దలు, నాయకులు ఉన్నారు.

## గ్రామ పాలనాధికారుల అసోసియేషన్ వికారాబాద్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

### జిల్లా అధ్యక్షుడిగా కావలి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా రాజు,మొగులప్ప



**బొంరాస్ పేట, డిసెంబర్ 6 (జనం సాక్షి):** గ్రామ పాలన అధికారుల అసోసియేషన్ వికారాబాద్ జిల్లా నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు.నూతన జిల్లా అధ్యక్షుడిగా కావలి వెంకటయ్య,ప్రధాన కార్యదర్శులుగా మలిగేరి రాజు, మొగులప్ప,మహిళా అధ్యక్షురాలుగా సంధ్యారాణి,మహిళా ఉపాధ్యక్షురాలుగా రజిని,కోశాధికారిగా శివ, గోపాల్, నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి, చంద్రయ్య, మహిళా ఉపాధ్యక్షురాలుగా పద్మశ్రీ రెడ్డి,సహాయ కార్యదర్శిగా జానకి రాములు, శ్రీ వర్ధన్, సమీర్, భీమయ్య, ప్రచార కార్యదర్శి మహేందర్, ప్రధాన సలహాదారు రామచంద్రయ్య, సభ్యులుగా అనిల్ కుమార్, అంజిలయ్య, వెంకటయ్య, బిచ్చప్ప, ఆంజనేయులు, రమేష్, అశోక్, సాయిలు తదితరులు ఎన్నికయ్యారు.

## మోత్కూర్‌లో డాక్టర్ బి. ఆర్ అంబేడ్కర్ 69 వ వర్ధంతి



**దోమ డిసెంబర్ 06 జనం సాక్షి.** ప్రపంచ మేధావి ఆధునిక భారతదేశ చరిత్రలో అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్న వ్యక్తి భారతరత్న రాజ్యాంగ రూపశిల్పి స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా యువజన సంఘాల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉప్పుగడ్డ తండా ఏకగ్రీవం

### సర్పంచ్ అభ్యర్థితో ఆరు వార్డులు ఏకగ్రీవం



మహేశ్వరం, డిసెంబర్ 6 (జనం సాక్షి): మహేశ్వరం మండలంలోని ఉప్పుగడ్డ తండా గ్రామ పంచాయతీ ఏకగ్రీవమైంది. ఉప్పుగడ్డ తండా జనరల్ రిజర్వేషన్ రావడంతో సర్పంచ్ అభ్యర్థిగా నేనావత్ రాజు నాయక్ ఒక్కడే నామినేషన్ వేశాడు.ఉప్పుగడ్డ తండా గ్రామ పంచాయతీలో ఉన్న 6 వార్డు స్థానాలకు ఒక్కొక్కరే నామినేషన్ వేయడంతో 6 వార్డు స్థానాలు కూడా ఏకగ్రీవం అయ్యాయి. 1వ వార్డు కేతావత్ మోహన్,2 వ వార్డు కేతావత్ సాలీ,3 వ వార్డు భాదవాత్ పరమేష్,4వ వార్డు వార్యావత్ సరిత,5 వ వార్డు విజయ,6 వ వార్డు నేనవాత్ రవీందర్ వార్డు సభ్యులుగా ఏకగ్రీవమైయ్యాయి.ఏకగ్రీవంపై అధికారులు ఇంకా అధికారికంగా ప్రకటించలేదు.ఈ సందర్భంగా నేనావాత్ రాజు నాయక్ మాట్లాడుతూ...ఉప్పుగడ్డ తండా గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. ఉప్పుగడ్డ తండాను ఏకగ్రీవం చేయడానికి కృషి చేసిన తండా వాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నగరం వేదికగా మహా సాంస్కృతిక వేడుక

**ఈ నెల 19 నుంచి 21 వరకు - 'హైడ్.ఆర్ట్ 2025' పేరుతో కళా ప్రదర్శన**

**ఎంఎఫ్ హుస్సేన్, ఎస్ హెచ్ రజా అరుదైన కళాకృతులు**

**హైదరాబాద్, డిసెంబర్ 6 (జనంసాక్షి) :** భారతీయ సాంస్కృతిక వేడుకకు నగరం వేదిక కానుంది. ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సాంస్కృతిక వేడుకల్లో ఒకటైన హైడ్.ఆర్ట్ 2025 కళా ప్రదర్శనకు రంగం సిద్ధమైంది. ఈ మూడు రోజుల కళా, సాంస్కృతిక మహోత్సవం ఈనెల 19 నుంచి 21వ తేదీ వరకు నానక్‌రామ్‌గూడ లోని ఈయాన్ హైదరాబాద్‌లో జరగనుంది. ఇది సృజనాత్మకతను ఆలోచనాత్మకంగా క్యూరేట్ చేయబడిన కళా అనుభవాన్ని ఒకచోటకు తీసుకు వస్తుంది. హైదరాబాద్‌తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న 200 మందికి పైగా కళాకారులు తమ కళాఖండాలను ప్రదర్శించనున్నారు. ఈ షో మాస్టర్‌పీసులు, సమకాలీన కళ, యువ కళాకారుల కృతులు, జానపద సంప్రదాయాలు, క్యూరేటెడ్ గ్యాలరీలు, వర్క్‌షాప్‌లు, ఆర్ట్ సంభాషణల సమ్మేళనాన్ని అందిస్తుంది. ప్రఖ్యాత క్యూరేటర్ అన్నపూర్ణ మడిపడిగ... హసన్ సహకారంతో దీనిని క్యూరేట్ చేయగా నవనామి గ్రూప్ తమ ముఖ్యమైన ల్యాండ్‌మార్క్ ప్రాపర్టీ ఈయాన్ హైదరాబాద్‌లో వద్ద దీనిని అందిస్తున్నారు. చారిత్రక, సమకాలీన, ప్రయోగాత్మక కళా వ్యక్తీకరణలను పక్కపక్కనే ఉంచుతూ భారతీయ కళ బహుముఖ,



సమృద్ధమైన కథనాన్ని నిర్మిస్తుంది. ఒక ప్రత్యేకమైన 'మాస్టర్స్ ఆఫ్ ఇండియా' గ్యాలరీలో ఎం ఎఫ్ హుస్సేన్, ఎస్ హెచ్. రజా వంటి ఆధునిక భారతీయ దిగ్గజాల అరుదైన, ముఖ్యమైన కళాకృతులు ప్రదర్శించబడతాయి. ఈ ప్రదర్శన హైదరాబాద్‌కు చెందిన 30 మంది ప్రముఖ సమకాలీన కళాకారులు, దేశవ్యాప్తంగా ఉన్న 30 మంది యువ కళాకారుల సృజనాత్మకతకు అద్దం పట్టనుంది. ఈ సందర్భంగా నవనామి ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్, మేనేజింగ్ డైరెక్టర్ గద్దె వెంకట నవీన్ మాట్లాడుతూ నవనామి వద్ద గొప్ప నగరాలు కేవలం మౌలిక వసతులతోనే కాక, ఊహాశక్తితోనూ రూపుదిద్దుకుంటాయని చెప్పారు. ఈ ఆర్ట్ షోకు అందిస్తున్న మద్దతు హైదరాబాద్‌కు ఒక సాంస్కృతిక వారసత్వాన్ని అందించాలన్న మా సంకల్పాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. ఇక్కడ ఆర్కిటెక్చర్, వ్యాపారం, కళ కొత్త వ్యక్తీకరణకు స్ఫూర్తినిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణల్లో ఒకటి 'కీర్తనం - తెలుగు లెజెండ్స్‌కు నివాళి'. ఇది ప్రముఖ తెలుగు కళాకారుల కృతులకు అంకితమైన ప్రత్యేక ప్రదర్శన. మరో ప్రధాన విశేషం మిథిలా కళకు చెందిన మూడు తరాల కళాకారుల సృజనాత్మక ప్రయాణాన్ని ప్రతిబింబించే ప్రత్యేక ప్రదర్శన. మూడు రోజుల పాటు సందర్శకులు వివిధ ప్యానల్ చర్చలు, ప్రెజెంటేషన్లు, వర్క్‌షాప్‌లు వంటి అనేక కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఉంటుంది.




## డిసబిలిటీ అవేర్నెస్ వాక్ ప్రారంభించి ఆర్థిక సాయం అందించిన పద్మారెడ్డి



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా అఖిల భారత వికలాంగుల హక్కుల వేదిక ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్డులో నిర్వహించిన డిసబిలిటీ అవేర్నెస్ వాక్-2025ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, వికలాంగుల హక్కుల వేదిక సలహాదారు సూదిని పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అభ్యుదయ భారత్ ట్రస్ట్ తరపున చైర్మన్ సూదిని పద్మా రెడ్డి వివిధ వికలాంగుల ఎన్జీవో లకు, కళాకారులకు చెక్కు రూపంలో 50 వేల రూపాయలు విరాళం అందించారు.



## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

**ఆశీర్వదించి సర్పంచ్‌గా గెలిపించండి**

**పుట్టోని గూడెం సర్పంచ్ అభ్యర్థి కాట్రావత్ చప్లి భాస్కర్ నాయక్**

**కేశంపేట, డిసెంబర్ 6(జనం సాక్షి ) :** పుట్టోని గూడెం గ్రామ సర్పంచ్ గా తనను గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ అభ్యర్థి కాట్రావత్ చప్లి భాస్కర్ నాయక్ అన్నారు. గ్రామంలో తన మద్దతుదారులతో కలిసి చప్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామస్తులు ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచిగా గెలిపించాలని కోరారు. సర్పంచిగా గెలిస్తే పుట్టోని గూడా, కంకర రాళ్ళ తండా ల లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజల మంచినీటి సౌకర్యార్థం సొంత నిధులతో ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని అన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి



**హైదరాబాద్ (జనంసాక్షి) :** దేశానికి దిక్సూచి, ప్రజాస్వామ్యానికి పునాది, సమానత్వానికి శిల్పిగా నిలిచిన డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్ భౌతికంగా లేకపోయినా అనునిత్యం దేశానికి అందించిన రాజ్యాంగం అమలులో సజీవంగా జీవించే ఉన్నారు. అంబేద్కర్ ఆలోచనలు, వేసిన బాటలు, చేసిన విప్లవాత్మక మార్పులు, రచించిన చట్టాలు నేటికీ ధైర్యంగా మార్గదర్శకాలు అవుతున్నాయి. ప్రతీ భారతీయుడు రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, చట్టాలను ఖచ్చితంగా అమలు చేస్తే ప్రతిఒక్కరికి నాణ్యమైన ఆహారం, వైద్యం, విద్య, ఆశ్రయం లభిస్తాయి. దేశంలో ఆకలిచావులు ఉండవు, అనాథలు, అభాగ్యులు, నిరాశ్రయులు ఉండరు. ప్రభుత్వాలు చట్టాలు కఠినంగా, నిబద్ధతతో అమలు చేస్తే భారతదేశం ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన దేశంగా ముందస్థానంలో కొనసాగుతుంది. స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు ఘన నివాళి అర్పిచారు. ఈ కార్యక్రమములో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని పాల్గొన్నారు.





## మద్యం షాపు పర్మిషన్ వ్యతిరేకిస్తూ వినతి



**రాజేంద్రనగర్,డిసెంబర్6(జనంసాక్షి) :** మణికొండ సాయిరాం కాలనీ, ఫ్రెండ్స్ కాలనీ, లాలమ్మ గార్డెన్స్ కూడలి వద్ద తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకొన్న నేపథ్యంలో మరో మద్యం షాపుకు పర్మిషన్‌పై వ్యతిరేకిస్తూ స్థానికులతో కలిసి బిఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం దూళిపాల రంగారెడ్డి అబ్కారీ డిప్యూటీ కమీషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే ఉన్న వైన్ షాపులు,బార్‌ల కారణంగా పరిస్థితి మరింత కష్టతరంగా మారిందని, అంబులెన్స్, ఫైర్ ఇంజన్ వంటి అత్యవసర వాహనాలు కూడా వెళ్లలేని స్థితి ఏర్పడిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికులు యాదయ్య, సత్యనారాయణ, నర్సిహరావులు బిఆర్ఎస్ నాయకులు ధనరాజ్, నరేందర్, లక్ష్మణ్‌రావు, సుమనళిని పాల్గొన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు హైడ్రా నివాళి



**హైదరాబాద్, డిసెంబర్ 06 (జనంసాక్షి) :** ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు వేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు, స్వేచ్ఛ, అవకాశాలను అందించేలా నడిపించింది. సమాజంలోని ప్రతి వ్యక్తి ఎదగాలనే ఆయన సంకల్పం తరతరాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఆయన జ్ఞాపకాలను స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలో న్యాయం, సమానత్వం, ప్రజాసేవ పట్ల అంకితభావంతో ముందుకు సాగాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

# యాష్ సరడే పహెల్వాన్‌కు బ్రోంజ్ మెడల్



**హైదరాబాద్ (జనంసాక్షి) :** 69వ ఎస్జీఎఫ్ తెలంగాణ రాష్ట్ర రెజ్లింగ్ యూ/17 బాలురు గ్రీకో రోమన్ టీం ఉత్తర్ ప్రదేశ్‌ని గోరఖ్‌పూర్‌లో జరుగుతున్న జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ రెస్లింగ్ టోర్నమెంట్లో తెలంగాణ జట్టు బాలురు 60 కేజీ విభాగంలో యాష్ సరడే పహేల్వాన్ బ్రోంజ్ మెడల్ సాధించారు. హైదరాబాద్ డీఈఓ ఆర్ రోహిణి, వెంకటేశ్వర్లు డిప్యూటీ ఈఓ బ్రోంజ్ మెడల్ సాధించిన యాష్ సరడే, టీమ్ కోచ్‌లు కట్ట శ్రీనివాస్ మౌనిక, శ్రీదేవి హైదరాబాద్ డిస్ట్రిక్ట్ ఆర్గనైసింగ్ సెక్రటరీ, కట్ట శ్రీనివాస్ టోర్నమెంట్ ఆర్గనైజర్, కోచ్, మౌనిక టిమ్ కోచ్‌లను అభినందనలు తెలిపారు. అలాగే పీఈటీఏ హైదరాబాద్ విక్రమ్ కుమార్ పీడీ, శ్యామ్ రావు పీడీలు కూడా అభినందనలు తెలిపారు.



# చేవెళ్ల భాజపా ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



**చేవెళ్ల, డిసెంబరు 06 (జనంసాక్షి)** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని చేవెళ్ల లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగ శిల్పి మాత్రమే కాదు , సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి నిరంతర పోరాటం చేసిన మహానేత అని అన్నారు. ఆయన చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, స్వేచ్ఛ సిద్ధాంతాలు దేశాన్ని ముందుకు నడిపించే శాశ్వత మార్గదర్శకాలు అని పేర్కొన్నారు. అంబేద్కర్ విలువలను కాపాడుతూ, ఆయన ఆలోచించిన సమాజ నిర్మాణ దిశగా బారతీయ జనతా పార్టీ కట్టుబడి పనిచేస్తుందని నేతలు చెప్పారు. సామాజికంగా వెనుకబడిన వర్గాల కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేత్కర్ సంఘం చేవెళ్ల అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్, బీజేపీ నాయకులు జయశంకర్ గౌడ్, కృష్ణ గౌడ్, చీర శ్రీనివాస్, బండారు చంద్రశేఖర్ రెడ్డి, పాగా వెంకటేష్, చాకలి శ్రీనివాస్, దామోదర్ చారి, మహేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, బాలరాజ్ లక్ష్మీనారాయణ జై సింహ రెడ్డి పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కి నివాళులు అర్పించిన జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి




**శామీర్ పేట్ ( జనం సాక్షి) :**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా తూంకుంట, దేవర యాంజాల్,పోతాయి పల్లి ప్రాంతాల్లో జిల్లా ఆర్టీఏ మెంబర్,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.భారత దేశానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడి భారత రాజ్యాంగం ద్వారా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషినీ గుర్తు చేసి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ స్వామి దేవస్థానం ధర్మకర్తలు వలందాసు మురళి గౌడ్,గుడిసేని హరికృష్ణ,మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూధన్ రెడ్డి,కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి ధర్మారెడ్డి, రామాలయం మాజీ ధర్మకర్త పట్నం నర్సింహా రెడ్డి,మున్సిపల్ కాంగ్రెస్ కార్యదర్శి తిగుళ్ళ మురళి గౌడ్,ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు టీఆర్ రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తిగుళ్ళ దర్శన్ గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తంటం రాము,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్,జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి వజ్జల శేశాంత్,వార్డుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె బిక్షపతి,చింతల బల్వంత్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి,గట్టు ప్రదీప్ కుమార్,మిర్యాలకర్ సాయి కుమార్,నోముల మధుసూధన్ రెడ్డి,తాడెం శ్రీకాంత్,గడ్డమీది నారాయణలు పాల్గొన్నారు.




## అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి: అఫ్జల్ ఖాన్

**శామీర్ పేట్ ( జనం సాక్షి):**

భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి ని శామీర్ పేట్ లో సీనియర్ ఉద్యమ కారులు, కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ ఘనంగా చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు..బడుగు బలహీన వర్గాల కోసం అంబేద్కర్ ఎంతో సేవ చేశారని అన్నారు. ఎంతో దూర దృష్టి, ఎంతో పార దర్శకత తో భారత రాజ్యాంగాన్ని రచించి అన్ని మతాల , వర్గాల వారికి న్యాయం చేశారని అన్నారు. తెలంగాణ రావడానికి కూడా రాజ్యాంగంలో చిన్న రాష్ట్రాల వైపు ఆయన చూపిన చొరవే నని అఫ్జల్ ఖాన్ తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అఫ్జల్ ఖాన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నాయకులు పి నర్సింహా రెడ్డి, మహ్మద్ నిసార్ అహ్మద్ ఖాన్, నర్సింహా రెడ్డి, సురేష్, రాజులు

## రైతుల పండించిన ప్రతి చివరి గింజను కొనుగోలు చేస్తాం



**యాలాల్ డిసెంబర్ 6 ( జనం సాక్షి ) :** వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ యాలాల్ మండలం జుంటిపల్లి గ్రామము లో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా సెంటర్ కి వచ్చిన దాన్యమును వెంటనే రైతుల నుంచి కొనుగోలు చేసి టాకింగ్ చేసిన విధంగా రైస్ మిల్లులకు వరి ధాన్యం వెంటనే పంపవలసిందిగా సెంట్ ఇన్చార్జిలను ఆదేశించారు. వరి ధాన్యమును రైతుల నుంచి కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని , రైతుల పండించిన ప్రతి చివరి గింజను కొనుగోలు చేస్తామని, రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కావలసిన గోనె సంచులను మరియు లారీలను అందుబాటులో ఉంచటం జరిగిందని తెలిపారు. రైతులు కూడా కొనుగోలు కేంద్రాలకు వరిని తీసుకురావాలని, రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా జిల్లా యంత్రాంగం అందరు అందుబాటులో ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ తో పాటు డిఎంసిఎస్ మురళి కృష్ణ, డి ఎస్ ఓ సుదర్శన్, రైతులు ఉన్నారు.



## పిజెటిఏయులో అంబేద్కర్‌కు వర్సిటీ ఉపకులపతి నివాళులు

**రాజేంద్రనగర్,డిసెంబర్6(జనం సాక్షి) :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మహాపరినిర్వాణ దినోత్సవం నిర్వహణ శనివారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సిహెచ్. విద్యాసాగర్‌తో పాటు విశ్వవిద్యాలయ అధికారులు, బోధన బోధనేతర సిబ్బంది కూడా పాల్గొని అంబేద్కర్‌ని స్మరించారు.



## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు

**మల్కాజిగిరి డిసెంబర్ 6(జనంసాక్షి) :** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ కౌన్సిలర్ ఇందిరా చంద్రశేఖర్, ఎస్సార్ ప్రసాద్ పేర్కొన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నేరెడ్ మెట్, జై జై నగర్, ఆర్కే పురం లోని అంబేద్కర్ విగ్రహాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాఘవన్, కుట్టి శ్రీను, చిత్రా రాజలింగం,చంద్రశేఖర్,ప్రభ, సాయి కిషోర్, యాది, ప్రవీణ్, జాన్సన్, మహేష్, బాల, శంకర్రావు, పాస్టర్ రాజు, భాష, రాజు, సాయి, నాయుడు, చార్లీ, అజయ్, మనోజ్, సంజయ్, మైతిలి, కోటేశ్వరి, మల్లిక, లక్ష్మి, సుధ తదితరులు పాల్గొన్నారు.

## శామీర్ పేట్ సీఐ శ్రీనాథ్‌ను సన్మానించిన నాయకులు




**శామీర్ పేట్ ( జనం సాక్షి)** ఉత్తమ పోలీస్ స్టేషన్లో షామిర్ పేట పోలీస్ స్టేషన్ తెలంగాణ రాష్టంలో మొదటి స్థానంలో మరియు దేశంలో 7వ స్థానంలో నిలిచింది.ఈ ఘనత రావడానికి కృషి చేసిన షామీర్ పెట్ పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనాద్ ని కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తంటం రాము,నాయకులు తంటం సిద్దు,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**బీఆర్ఎస్ ఇన్చార్జి పట్లోళ్ళ కార్తీక్ రెడ్డి**




**రాజేంద్రనగర్,డిసెంబర్6(జనంసాక్షి)** భారతరత్న దివంగత డాక్టర్ బీ.ఆర్.ఎస్ అంబేద్కర్ రాజ్యాంగం దేశానికి దిశానిర్దేశం చేసి, బడుగు-బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అపారమని రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ 69 వ. వర్ధంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన విగ్రహానికి స్థానిక బీఆర్ఎస్ కార్పొరేటర్ పొడవు అర్చన జయప్రకాష్ లతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం సమాన హక్కులు, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గం అందరికీ ప్రేరణ అని, అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ బీ ఆర్ఎస్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి, మైలార్దేవ్పల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్, సుభాష్ రెడ్డి, సూర్యం, దళిత సంఘాల నేతలు పాల్గొన్నారు.

## మణికొండలో అంబేద్కర్ 69వ వర్ధంతి నివాళులు



రాజేంద్రనగర్,డిసెంబర్6(జనంసాక్షి) మణికొండ శివాజీ నగర్‌లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ రాజ్యాంగం దేశానికి దిశానిర్దేశం చేసి, బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అపారమని రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సమాన హక్కులు, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గం అందరికీ ప్రేరణ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాలాల నరేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ నాయకులు శ్రీరాములు, ఏర్పుల కుమార్, బషీర్, శ్రవణ్ కుమార్, గంగాధర్, సంతోష్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కాల్వ రమేష్ పాల్గొన్నారు.